

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024

## ఆడిటోరియం నిర్మాణానికి సహకరిస్తా

- సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి
- ఘనంగా గీతా భూపాల్ రెడ్డి కళాశాల 16వ వార్షికోత్సవం



వివరాలు 5లో




## అక్రమ మైనింగ్... తవ్వకాలపై నిఘా

చెరువుల సంరక్షణ కమిటి కన్వీనర్ / సంగారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి

వివరాలు 4లో

## విద్యుత్ వినియోగదారులు.. ఆందోళన పడకండి

మంత్రి పొన్నం ప్రభాకర్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో 220 కే వి /132 కే వి ట్రాన్స్ఫార్మర్స్ పేలిపోయిన విద్యుత్ అంతరాయం కలిగిన నేపథ్యంలో గురువారం రోజున రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ మరియు విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసున్నారు. గృహ వాణిజ్య అవసరాలతో పాటు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. గృహ వినియోగదారులు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని బరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్ నుండి ట్రాన్స్కో డైరెక్టర్ జగత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు విద్యుత్ శాఖ ఎస్ఇ, అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చి పక్క ట్రాన్స్ఫార్మర్ కు వ్యాపించకుండా చర్యలు తీసుకొని సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ నుండి గృహ అవసరాలకు విద్యుత్ పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఉదయం 5 గంటలకు వ్యవసాయానికి కూడా సరఫరా చేయడం జరిగిందన్నారు. విద్యుత్ ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు మరియు నష్టం అంచనా వేయడానికి ప్రాథమిక విచారణ జరిపించేందుకు ప్రభుత్వం తరఫున అధికారులను ఆదేశిస్తామని తెలిపారు. పేలిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చాలా పాతది. అది ఇప్పటికే దానికి కెపాసిటీ మించి పనిచేసిందన్నారు.



వివరాలు 2లో

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు
- ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు
- మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వొద్దు

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; 10వ తరగతి , ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.గురువారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 121 పరీక్ష కేంద్రాల్లో 22045 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఇందులో 11134 బాలురు కాగా 10911 మంది బాలికలు ఉన్నట్లు తెలిపారు.

వివరాలు 2లో

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

- సెక్టార్ అధికారులు ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలి.
- జిల్లా ఎన్నికల అధికారి / జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

సూర్య

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు
- ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు
- మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వోద్దు

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





మొదటిపేజీ తరువాయి...

ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రం లోకి అనుమతి లేదుఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 52 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు , ఇంటర్ పరీక్షలో 36153 మంది పరీక్షలకు హాజరు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 17665 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 15984 వృత్తి విద్యలో 1681 మంది పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 18488 మంది విద్యార్థులుండగా17057 మంది జనరల్ కాగా 1431 మంది వృత్తి విద్య కోర్సు కు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆమె వివరించారు.ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 17 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని ఆర్ టి సి బస్సులను నడిపించాలని తెలిపారు. ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రం లోకి అనుమతి లేదన్నారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వోద్దు జిల్లాలో మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ తెలిపారు. కాపీయింగ్ జరిగినట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేసి ఇబ్బందులు పడకుండా పరీక్షలు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.ఈ సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవరావు, డిఈఓ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్వో గాయత్రి ,ఆర్డీవోలు రవీందర్ రెడ్డి ,రాజు ,పాండు, విద్యుత్ శాఖ టెక్నికల్ ఇంజనీర్ శ్రీనివాస్ ,ఎం వి ఇన్స్పెక్టర్ లావణ్య,ఆర్టీసీ అధికారులు, పోస్టల్ సిబ్బంది , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 2వార్డుల్లో దోమల నివారణకు చర్యలు

జిన్నారం మేజర్ న్యూస్:దోమల నివారణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గురువారం రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డులలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టారు. వార్డులోని రోడ్లు పరిసరాలు మురుగు కాలువల వద్ద ఫాగింగ్ చేశారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని వార్డులోని ప్రజలకు ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ గోపాలమ్మ పాల్గొన్నారు .



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

మొదటిపేజీ తరువాయి...

రానున్న పార్లమెంట్ ఎన్నికల లో ఎన్నికల ప్రవర్తన నియమాల్ని పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. గురువారం ఆమె కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై మొదటి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మెదక్ , జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సెక్టార్ అధికారులు , పిఓ లకు ,ఏపిఓ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలేన్స్ , వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వివిధ బృందాలకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలని అన్నారు.ఎన్నికలు ఎన్నిసార్లు నిర్వహించిన కొత్తగా ఉంటుందని, ఎన్నికల నియమావళి ఆధారంగా ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని ఆమె తెలిపారు. గతంలో నిర్వహించిన విధంగానే ఎటువంటి సమస్య లేకుండా ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ వలరబుల్ మ్యాపింగ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో ఎన్నికల విధులు మొదలుపెట్టాలని, సెక్టార్ అధికారులను ఆదేశించారు.ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల పరిధిలోని పెద్దలతో సమావేశం నిర్వహించి ఓటర్లు ఎటువంటు ప్రలోభాలకు లొంగకుండా అమూల్యమైన ఓటును వినియోగించుకునేలా అవగాహనా సదస్సులు ఏర్పాటుచేయాలన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన యాప్ లు, ఆన్లైన్ విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలులో భాగంగా మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలను సైతం సమర్థవంతంగా పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి, విధులు, ఏర్పాట్లు, తదితర విషయాలపై జిల్లా స్థాయి ట్రైనర్ కృష్ణ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్ బి ) చంద్రశేఖర్ , డి ఎమ్ డెబ్ల్యూ ఓ దేవుజా , ఆర్డీవోలు రవీందర్ రెడ్డి , వెంకటేశ్వర్లు , రాజు, పాండు ఎంసిసీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, వివిధ టీముల అధికారులు, వ్యయ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.






# హోప్ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో సేఫ్ హార్ట్ క్యాంపెన్ కార్యక్రమం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : హోప్ న్యూరో మరియు కార్డియాక్ హాస్పిటల్ వారు చేపట్టిన సేఫ్ హార్ట్ కాంపెయిన్ లో భాగంగా లక్ష మందికి అవగాహన తెలపటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న హోప్ న్యూరో హాస్పిటల్ యాజమాన్యం. గురువారం నాడు తెలంగాణ సోషల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కాలేజ్ నల్లవాగు లో మరియు సిర్గాపూర్ లోని టీ టీ డబ్లు యూ ఆర్ జేసీ బాలికల కళాశాలలో డా రాజేష్ చౌహాన్ గారు అత్యవసర పరిస్థితులలో సిపిఆర్ ఎలా చేయాలి. మన చుట్టూ ప్రక్కల వారికి స్ట్రోక్ వచ్చినప్పుడు ఎలా సహాయం చెయ్యాలి అనే అంశం పై ఈరోజు సుమారుగా లక్ష మందిలో భగంగా ఈరొజు 1000 మంది విద్యార్థులకి అవేర్నెస్ ఇవ్వివడం జరిగింది. ఈ కార్యక్రమంలో హోప్ న్యూరో హాస్పిటల్ సిబ్బంది పాండు నాయక్ , శ్రీనివాస్ , కాలేజ్ ప్రిన్సిపాల్ , సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు



# ది రేజ్ రూమ్ షార్క్ ట్యాంక్ నుండి ఒత్తిడికి ఉపశమనం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సురక్షితమైన మరియు సంతోషకరమైన వాతావరణంలో తమకు కలుగుతున్న అనవసర కోపాల్ని మరియు ఒత్తిడిని తొలగించుకోవాలని చూసేవారికి ది రేజ్ రూమ్ వ్యవస్థాపకుడు సూరజ్ వుసర్ల ఆ కలను అక్షరాలా నిజం చేశారు. హైదరాబాద్కు చెందిన సూరజ్, వ్యక్తులు తమ ఒత్తిడిని వదులుకోవడానికి మరియు నియంత్రిత విధ్వంసం ద్వారా చికిత్సా విడుదలను కనుగొనే అసాధారణ స్థలాన్ని స్థాపించారు. ఒక ప్రత్యేకమైన పిచ్లో, షార్క్ ట్యాంక్ ఇండియా 3లోని షార్క్ తన బ్రాండ్లోని 30% ఈక్విటీకి బదులుగా రూ. 20 లక్షల డీల్ను పొందేందుకు అతను ఇలాంటి అనుభవాన్ని రూపొందించాడు. షార్క్ ట్యాంక్ ది రేజ్ రూమ్లో కనిపించడం గురించి సూరజ్ వుసర్ల మాట్లాడుతూ షార్క్ ట్యాంక్పై పెట్టుబడిని పొందనప్పటికీ, అనుభవం ఆనందదాయకంగా ఉంది. మా రేజ్ రూమ్ కాన్సెప్ట్ను ప్రదర్శించడం మా అభిరుచి మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఇది ఒక థ్రిల్లింగ్ అవకాశం. సొరచేపలకు పిచ్ చేసే ఆడ్రినలిన్ హడావిడి, వాటి అంతర్దృష్టితో కూడిన అభిప్రాయం అమూల్యమైనది. మేము ఒప్పందాన్ని కుదుర్చుకోనప్పటికీ, బహిర్గతం మరియు నేర్చుకున్న పాఠాలు మమ్మల్ని ముందుకు నడిపిస్తాయి. గదిలోని శక్తి, నరాలు, ఆ క్షణపు ఉత్సాహం మరువలేనివి. మేము మా రేజ్ రూమ్ విజన్ని వాస్తవంగా మార్చుకోవడానికి కొత్తగా వచ్చిన సంకల్పం మరియు డ్రైవ్తో బయలుదేరాము. షార్క్ ట్యాంక్ అనేది ఒక పరివర్తన కలిగించే అనుభవం, మేము ఎల్లప్పుడూ ఎంతో ఆదరిస్తాము. చిన్నతనంలో చిన్న చిన్న విషయాలకు కోపం తెచ్చుకోవటం మరియు షార్ట్ టెంపర్ సమస్యలతో తను చేసిన పోరాటం నుండి స్ఫూర్తి పొంది సూరజ్ వుసర్ల అక్టోబరు 2022లో ది రేజ్ రూమ్ ను స్థాపించాడు. ది రేజ్ రూమ్లో, పాల్గొనేవారు సురక్షితమైన, నియంత్రిత వాతావరణంలో తమకు వచ్చే అనవసర కోపాన్ని మరియు చిరాకును బయట పెట్టవచ్చు, తద్వారా వారు మరింత రిలాక్స్గా మరియు రిఫ్రెష్గా ఉంటారు. వారు హెల్మెట్లు మరియు కవరాల్స్తో సహా రక్షిత గేర్లను ధరిస్తారు మరియు గాజుసామాను నుండి ఎలక్ట్రానిక్స్ వరకు పగులగొట్టడానికి వస్తువుల శ్రేణిని అందిస్తారు. రీసైక్లింగ్ కోసం తిరిగి పంపబడే రీసైకిల్ చేసిన పదార్థాలను ఉపయోగించి, రేజ్ రూమ్ కూడా పర్యావరణ అనుకూలమైన చొరవ.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం

**● ఆరోగ్యాలను కాపాడుకుందాం ● వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయి స్థలి సంయుక్త ఆధ్వర్యంలో సాయిబాబా మందిరం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. 50 సంవత్సరాలు నిండిన మహిళలు, 60 సంవత్సరాలు దాటిన వయో వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో కాలనీ వాసులు, సాయిబాబా దేవాలయానికి వచ్చిన భక్తులు, జిహెచ్ఎంసి కార్మికులు, జలమండలి సిబ్బంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి వైద్యులు ఉచితంగా మందులు అందజేసి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని 54 మంది పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ గురువారం రెడ్ క్రాష్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వయో వృద్ధుల కోసం ఇదే స్థలంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే వారు తప్పని సరిగా తమ ఆధార్ కార్డు తమ వెంట తెచ్చుకోవాలని ఈ సందర్భంగా రాంబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నాగరాజు, రాజేందర్రెడ్డి, వేణుగోపాల్, విద్యాసాగర్, రామ్మోహన్, లక్ష్మినారాయణ, సాయి స్థలి కమిటి సభ్యులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్రెడ్డి, రవీందర్గౌడ్, రాములు, అరుణ్ పూజారి తదితరులు పాల్గొన్నారు.

# జిఓయంఎస్ 59 ద్వారా దంత వైద్యుల నియామకాలు చేపట్టాలి

## తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు గంధం శాంతికుమార్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న దంత వైద్యుల సమావేశం ఎల్బీనగర్లో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన జీ.వో యంఎస్ నెంబర్ 59లో అన్యాయంగా దంత వైద్యుల నియామకాన్ని తొలగించారని, గత ప్రభుత్వంలో పలు మార్లు విజ్ఞప్తి చేసినా కూడా ఎవరూ పట్టించుకోలేదని, ప్రజా సంక్షేమం కోసం వచ్చిన నూతన ప్రభుత్వం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా వెలువరించబడిన జిఓయంఎస్ 59లో దంత వైద్యులను నియమంచడం గూర్చి కూడా చేర్చి తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డైరెక్టర్ మెడికల్ ఎద్యుకేషన్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో అన్ని దంత వైద్యుల ఖాళీలను గుర్తించి అతి త్వరలో వెలువడే నోటిఫికేషన్లలో దంత వైద్యుల నియామకాలను తక్షణమే చేపట్టాలని కోరారు. అయినా ఆ దిశగా ఏ విధంగా ప్రయత్నాలు చేయకపోవడం వలన ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో సమస్యలను పట్టించుకొని వీలైనంత త్వరగా తమకు న్యాయంచేయాలని దంత వైద్యులు కోరారు. ఈ విషయంపై ఇప్పటికే పలు మార్లు ముఖ్యమంత్రి, ఛీఫ్ సెక్రటరీ, మెడికల్ హెల్త్ ఛీఫ్ సెక్రటరీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రజా ప్రతినిధులకు విన్నవించడం జరిగిందని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలిపారు. వీలైనంత త్వరలో ప్రభుత్వం స్పందించి తమకు న్యాయంచేయాలని యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ గంధం శాంతికుమార్గౌడ్ డిమాండ్చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నూకం బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి రఫిఉద్దీన్, ట్రెజర ర్ బొంకటి సుభాష్, ఉపాధ్యక్షులు డాక్టర్ అనిత, డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ లావణ్య, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ సన్నిజన్ను, డాక్టర్ వసుమతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భాషా దినోత్సవం




పరిమళసాహితీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం నిర్వహించారు. డా. డి. చంద్రశేఖర్రెడ్డి ఎమెస్కో,,డా. తండు క్రిష్ణ కౌండిన్యఎస్వీ కళాశాల,మోతుకూరి నరహరి,నకిరెకంటి శీనయ్య,డా. మండలస్వామి, డా. పున్నదామోదర్,గణేశ్గౌడ్,కాసుల ఆంజనేయులు తదితరులు హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో తెలుగు భాష నాడు,నేడు,రేపు-ఆధునిక తెలుగుభాష సవాళ్ళు అంశాలపై చర్చజరిగింది.



మేజర్ న్యూస్, కాప్రా.. చర్లపల్లి డివిజన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో గురువారం కార్పొరేటర్ బోంతూ శ్రీదేవి యాదవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యలో నిలిపి వేయబడిన పనులు, ప్రారంభించడానికి ఉన్న పనులు పూర్తి చేయడం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ హరిలాల్, ఏ ఈ కీర్తి మరియు వర్క్ ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో వెంకట్రెడ్డిని కలిసి ఘనంగా సత్కరించిన బద్దం సతీష్గౌడ్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః హైదరాబాద్ డివిజన్ ఆర్డీవోగా వెంకట్రెడ్డి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరం కన్వీనర్ బద్దం సతీష్గౌడ్ ప్రతినిధి బృందంకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేసి, ప్రత్యేకంగా స్వామి వివేకానంద ప్రతిమను అందజేశారు. అనంతరం బద్దం సతీష్గౌడ్ ప్రత్యేకంగా ఆర్డీవోనుకల్సి గన్ఫౌండ్రి డివిజన్లోని ఇసామియాబజార్లోని మేఘరాజ్ భవన్ సమీపంవద్దగల ఖాళీ స్థలం ప్రభుత్వానిదా ...ప్రైవేట్గా ....గుర్తించేందుకు తగిన చొరవ తీసుకోవాలన్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ ప్రాంతంలో మోడల్ అంగన్వాడి కేంద్రం,మహిళల జీవనోపాధికోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేసేందుకు తగిన సహకారం అందించాలని ఆయన కోరారు. అందుకు ఆర్డీవో వెంకట్రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించి,తప్పకుండ తనవంతు సహకారం అందిస్తానని తగిన హామీ ఇచ్చినట్లు బద్దం సతీష్ గౌడ్ తెలిపారు. ఆర్డీవోనుకల్సి వారిలో ఫోరం ప్రతినిధులు శ్రీనివాస్ యాదవ్, నాగభూషణం చారి,శ్యామ్,రాజేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి సహకరిస్తా

- సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి
- ఘనంగా గీతా భూపాల్ రెడ్డి కళాశాల 16వ వార్షికోత్సవం



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : రామచంద్రాపురం పట్టణంలోని గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనమండలి మాజీ



ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వంపైనే ఆధారపడకుండా కార్పొరేట్ స్థాయిలో సొంత నిధులతో, ఇతరుల సహాయంతో గీతా భూపాల్ రెడ్డి జూనియర్ కళాశాలను నిర్మించడం ఎంతో అభినందనీయమని అన్నారు. 30 మందితో ప్రారంభమైన ఈ కళాశాల నేడు 1200 మంది వరకు విద్యార్థులు చదువుతూ ఉండడం సంతోషాన్ని కలిగించిందని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత రంగాలలో సీటు సంపాదించడం చూస్తుంటే ఈ కళాశాల పట్ల భూపాల్ రెడ్డికి ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తున్నదని అన్నారు. ఈ కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత విద్యార్థుల కోసం అందరి సహాయ సహకారాలతో ఈ కళాశాలను నిర్మించానని అన్నారు. ప్రతి ఒక్కరూ తనకు ఉన్నంతలో ఇతరులకు సహాయపడాలని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ నాయకునికి ప్రజలలో సరైన గుర్తింపు ఉంటుందని చెప్పారు. తాను తన కుటుంబం ఈ కళాశాల అభివృద్ధికి అన్నివేళలా సహకరిస్తామని అన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి, సీఐ నరేందర్ రెడ్డి, ఎస్ఐ శశికాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్, పటాన్ చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పరమేష్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పులిమామిడి రాజును కలిసిన జిల్లా మత్స్యసహకార సంఘం కార్యవర్గ సభ్యులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గ సభ్యులు ఈ రోజు బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు ముదిరాజ్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజన్నని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో మత్స్యశాఖకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి యోజన పథకం పి ఎమ్ ఎమ్ ఎస్ వై అనేది ఒక గొడుగు పథకం, ఇది రెండు వేర్వేరు భాగాలను కలిగి ఉంటుంది. సెంట్రల్ సెక్టార్ స్కీమ్ మరియు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్.పి ఎమ్ ఎమ్ ఎస్ వై మొత్తం రూ. 20,050 కోట్ల పెట్టుబడితో ఆమోదించబడింది. పెట్టుబడి కూర్పు క్రింది విధంగా ఉందని కేంద్ర వాటా రూ.9407 కోట్లు రాష్ట్ర వాటా 4000కోట్లని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు 5 సంవత్సరాల పాటు అమలు చేయబడుతోందని విలువ గొలుసుతో పాటు 55 లక్షల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించడం. మత్స్యకారులు, మత్స్యకారుల ఆదాయాలు రెట్టింపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ గున్నాల నర్సిములు, డైరెక్టర్లు చాపల హనుమంతు,నాగరాజ్, బెస్త నగేష్, లక్ష్మణ్, తెనుగు రమేష్, బెస్త బాలప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఒడిస్సా బృందం



కొండపాక మేజర్ న్యూస్ : ఒడిస్సా కి చెందిన వైద్య బృందం గురువారం నాడు కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఒడిస్సా కి చెందిన సుమన్ సమంత్ ఆధ్వర్యంలో 53 మంది బృందం మూడు విడుతలుగా ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్నటువంటి వైద్య సేవలను, ఇమ్యునైజేషన్, డెలివరీ, ప్రభుత్వ పథకాలు ఓపి,ఐపి, వ్యాక్సినేషన్ ,ఇతర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ రజిని డాక్టర్ బల్వీందర్ సింగ్ మరియు డాక్టర్ ఫర్విన్ ఒడిస్సా బృందానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీసుకుంటున్నటువంటి వైద్య సేవలను ఇతర విషయాలను బృందాలకు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న వైద్య సేవల చాలా బాగున్నాయని ఒడిస్సా బృందం కొనియాడింది.ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అసోసియేట్ మౌనిక పలువురు ఏఎన్ఎంలు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యతోనే సమాజంలో గుర్తింపు

: ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : విద్య ఉన్నప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని విద్యార్థులు పట్టుదల, క్రమ శిక్షణ, అంకితభావంతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు.మండలంలోని దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ 25 వ వసంతాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాసాని బుచ్చిరెడ్డి అధ్యక్షతన దుద్దెడ వైష్ణవి గార్డెన్ లో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వారు పాల్గొని ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. దుద్దెడ గ్రామానికి చెందిన కోణం శ్రీకాంత్ రచించిన లైఫ్ కిల్స్ విదౌట్ స్కిల్స్ పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పట్టుదల ఆలోచన క్రమశిక్షణ ఉండాలన్నారు.గొప్ప వ్యక్తులను చూసి ఈర్ష పడకుండా వారు ఎలా ఎదిగారో చూసి నేర్చుకోవాలన్నారు.గతంలో పూర్వీకులకు చదువుకునేందుకు సౌకర్యాలు లేవనీ,ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోనీ, చదవాలని కోరారు.ఉన్నతంగ చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవము ఉంటుందన్నారు.తరతరాలు చేస్తున్న తప్పులు విద్యార్థులు చేయకూడదని ఇరవై ఏళ్లు కష్టపడితే మరో ఏనాభై ఏళ్లు బాగుపడతారన్నారు.సమాజంలో ఉన్నందుకు ఉన్నతమైన చదువు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని విద్యార్థులను కోరారు.విద్యార్థులకు మరింత ఆలోచన శక్తి రూపొందించేందుకు కృషి చేస్తున్నందుకు పుస్తక రచయిత కోణం శ్రీకాంత్,శిరీష లను,అలాగే ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేస్తున్న జాగృతి ఫ్రెండ్స్ సభ్యులకు అభినందించారు.అనంతరం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జాగృతి సభ్యులు పారితోషకం అందించారు.తదనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే సుమారు 150 మంది విద్యార్థులకు జాగృతి ఫ్రెండ్స్ సభ్యులు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్యాలు, నటనలతో అతిథులు మంత్రముగ్ధులయ్యారు.కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గురజాడ బాలాజీ, డిటిఎఫ్ జిల్లా నాయకులు బాకీ చంద్రబాను,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,దేవా సంఘం అధ్యక్షులు బాకీ ప్రభాకర్,ఆదర్శ యూత్ అధ్యక్షులు మిద్దె రమేష్, జాగృతి సభ్యులు వడ్లకొండ శ్రీనివాస్,పెద్ది శ్రీనివాస్, పంజాల శ్రీకాంత్,నాగరాజు,వీరేశం,నరహరి,రమేష్, గంగాధర్, వెంకటరమణ, రాజయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణప్రాసన సంస్కారం ప్రారంభించిన శిశు మందిర్ ప్రదానాచార్య మోతుకు నరేశ్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ సిద్దిపేట యందు సువర్ణ ప్రశన సంస్కారం గురువారం రోజున పాఠశాల ప్రదానాచార్య మోతుకు నరేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో బుద్ధి మందం తగ్గించడానికి మేధస్సు పెంచడానికి, నరాల వ్యవస్థ అభివృద్ధి చేయడానికి, రోగనిరోధక శక్తి పెంచడానికి, మెదడు అభివృద్ధి చెందడానికి ఈ సువర్ణ ప్రాసనా సంస్కారం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇది ప్రతి 28 రోజులకు ఒకసారి వచ్చేటువంటి పుష్యమి నక్షత్రం రోజున మాత్రమే ఇవ్వబడుతుందన్నారు. సిద్దిపేట నివాసులందరూ కూడా ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ ప్రభందకారిని సభ్యులు పూల బాలకృష్ణారెడ్డి, ఆచార్యుల బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు.

# మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను ప్రవేశపెట్టిన క్వాంటం మ్యూచువల్ ఫండ్





హైదరాబాద్ మేజర్ న్యూస్ : క్వాంటం తన తాజా ఫండ్ ఆఫర్ అయిన క్వాంటం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ను కొత్త ఫండ్ ఆఫర్ ని ఆవిష్కరించింది. ఈ సబ్స్క్రిప్షన్ సోమవారం, ఫిబ్రవరి 19న ప్రారంభమవుతుంది మరియు శుక్రవారం, మార్చి 1, 2024న ముగుస్తుంది. ఈ ఓపెన్-ఎండ్ ఈక్విటీ పథకం ప్రధానంగా ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత ఇన్స్ట్రుమెంట్స్, డెట్ ,మనీ మార్కెట్ ఇన్స్ట్రుమెంట్స్ మరియు గోల్డ్ సంబంధిత ఇన్స్ట్రుమెంట్లతో కూడిన విభిన్న పోర్ట్ఫోలియోలో పెట్టుబడి పెడుతుంది. దీన్ని చిరాగ్ మెహతా చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ మరియు పంకజ్ పాఠక్, ఫండ్ మేనేజర్ -ఫిక్స్డ్ ఇన్కమ్, క్వాంటం ఏ ఎం సి సంయుక్తంగా నిర్వహిస్తారు. క్వాంటం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ యొక్క ప్రాథమిక పెట్టుబడి లక్ష్యం దీర్ఘకాలిక మూలధన విలువ పెరుగుదల/ ఆదాయాన్ని పెంపొందించడం. ఈక్విటీ ఈక్విటీ సంబంధిత ఇన్స్ట్రుమెంట్స్, డెట్ మనీ మార్కెట్ ఇన్స్ట్రుమెంట్స్ మరియు గోల్డ్ సంబంధిత ఇన్స్ట్రుమెంట్స్తో కూడిన డైవర్సిఫైడ్ పోర్ట్ఫోలియోలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ లక్ష్యం సాధించబడుతుంది. ఈ పథకం డైరెక్ట్ మరియు రెగ్యులర్ ప్లాన్లను కలిగి ఉంటుంది. ఫండ్ మేనేజర్లు ఈక్విటీ ఈక్విటీ సంబంధిత ఇన్స్ట్రుమెంట్స్ (35-65%), డెట్, మనీ మార్కెట్ ఇన్స్ట్రుమెంట్స్ (25-55) మరియు గోల్డ్ సంబంధిత ఇన్స్ట్రుమెంట్స్ (10-20%) కేటాయిస్తారు. ఫండ్ ప్రధానంగా నిఫ్టీ 50 ఇండెక్స్ యొక్క సెక్యూరిటీలలో మరియు దాని ఈక్విటీ కాంపోనెంట్, సావరిన్ మరియు పి ఎస్ యూ డెట్ సెక్యూరిటీల కోసం దాని స్థిర ఆదాయ కేటాయింపు మరియు క్వాంటం గోల్డ్ ఈ టి ఎఫ్ ఇతర గోల్డ్ సంబంధిత సాధనాల కోసం దాని గోల్డ్ కాంపోనెంట్ కోసం ఇతర పెద్ద క్యాప్ స్టాక్లలో పెట్టుబడి పెడుతుంది. క్వాంటం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ కనీస దరఖాస్తు మొత్తంపెట్టుబడదారులు మొత్తం ఛ500/- మరియు రూ. 1/- గుణిజాలలో పెట్టుబడి పెట్టవచ్చు మరియు కనిష్ట అదనపు పెట్టుబడిని ఛ500/-లో మరియు ఆ తర్వాత రూ. 1/- గుణిజాలలో / 50 యూనిట్లలో చేయవచ్చు. పెట్టుబడిదారులు కనీసం రూ. 100 (రోజువారీ) మరియు రూ. 500 ఇతర ఫ్రీక్వెన్సీల (వారం, పక్షం, నెలవారీ మరియు త్రైమాసిక) పెట్టుబడితో మార్గాన్ని ఎంచుకోవచ్చు. ఈ సందర్భంగా ఫండ్ లాంచ్ గురించి మిస్టర్. చిరాగ్ మెహతా, చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్, కో-ఫండ్ మేనేజర్, మిస్టర్ పంకజ్ పాఠక్, సీనియర్ ఫండ్ మేనేజర్ లు మాట్లాడుతూ, క్వాంటం ఏ ఎం సి మ్యూచువల్ ఫండ్స్లో పెట్టుబడిదారుల సంఖ్య వేగంగా పెరుగుతోంది మరియు ఈ ఫండ్ ఈ మొదటి సారి పెట్టుబడిదారులకు ఈక్విటీ మార్కెట్లలో వైవిధ్యతతో పాటుగా ఖచ్చితమైన విధానాన్ని అందిస్తుంది. బంగారం మరియు రుణం నుండి, తద్వారా లాభదాయకమైన మరియు సాపేక్షంగా సున్నిత దీర్ఘకాలంలో మెరుగైన రాబడిని అందించడం ద్వారా ఫిక్స్డ్ డిపాజిట్కి ఒక ఎంపికను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఫండ్ ప్రారంభించబడింది. ఫండ్ తన వన్-స్టాప్ డైవర్సిఫైడ్ సొల్యూషన్తో పెట్టుబడి నిర్ణయాలను సులభతరం చేస్తుంది, ఇది ఆస్తి తరగతుల్లో పెట్టుబడి పెడుతుంది మరియు ఇండెక్సేషన్ ప్రయోజనాల ద్వారా పన్ను సామర్థ్యాన్ని పెంచుతుంది. సాంప్రదాయ ఫిక్స్డ్ డిపాజిట్లతో పోలిస్తే 30% పన్ను శ్లాబ్లో పెట్టుబడిదారులు గణనీయంగా ప్రయోజనం పొందుతారు. అని అన్నారు.

# ఎన్జీఓస్‌కాలనీలో ఆకట్టుకున్న బ్రహ్మ రుషి విశ్వా మిత్ర తంత్రం నాటక ప్రదర్శన

## పెద్దలు, కళాకారులకు సత్కారం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణలో ప్రతిష్టాత్మకమైన సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ, శ్రీ గణేష్ దేవాయం ఎన్జీఓస్కాలనీ వారి సహాయ సహకారంతో గణేష్ దేవాలయంలోని వేదికపై ఈ నెల 21వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ రమణ ఆర్ట్స్ వారిచే బ్రహ్మ రుషి విశ్వామిత్ర తంత్రం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన జరిగింది. దేవు దనంజయచారి సమర్పణ దర్శకత్వంలో, వి. సూర్యప్రకాష్ నాటకీకరణలో జరిగిన ఈ నాటక ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా పెద్దలు, సీనియర్ కళాకారులకు సీనియర్ ళాకారులు, కాలనీ పెద్దలు జడ్జి కృష్ణమూరి చేతుల మీదుగా సంఘ సేవకులు, వీణ అవార్డ గ్రహీత లకు, నంది. వీణ అవార్డు గ్రహీతలకు అభినందన సత్కారం జరిగింది. ఆద్యంతం ఆసక్తిగా సాగిన ఈ నాటక ప్రదర్శనలో దేవేంద్రుడుగా పంపన వెంకటేశ్వర్‌రావు, వశిష్టుడుగా చిట్టి బాలనాగేశ్వర్‌రావు, విశ్వామిత్రుడుగా వి. సూర్యప్రకాష్, నారదుడు, చంద్రమతిగా సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, బృహస్పతిగా ఎం.రామలింగేశ్వర్‌రావు, హరిశ్చంద్రుడుగా పి. మంగపతిరావు, లోహితుడుడుగా పెద్దాపురం చందు, సత్యకీర్తిగా ఎం. నమఃశివాయ, నక్షత్రకుడుగా ఎల్. బుగ్గయ్య, శివుడుగా వి.బి.జి తిలక పార్వతిగా పుచ్చా హరిత, వినాయకుడుగా పి. నేహన్ శ్రీకృష్ణ, షణ్ముఖుడుగా పి. చిన్మయి, శ్రీరమ్య, సంతోషి వలినేటి అరుణ, సంహితలు నటించి మెప్పించారని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శనకు బంగారు నంది అవార్డు గ్రహీత ఎన్. భాష్కర్‌రావు సంగీతం వహించారని, మేకప్ పరమేష్ అండ్ పార్టీ నిర్వహించగా, దృశ్య బంధం సురే ష్, లైటింగ్ సౌండ్ ఎన్. పూర్ణచంద్రరావులు చేయగా వి.పి.కె బసవయ్య సహకారం అందించారని తెలిపారు. పి. హరిత సారథ్యంలో జరిగిన ఈకార్యక్రమం సందర్భంగా వేముల జైపాల్‌రెడ్డిని నిర్వాహకులు సత్కరించి, తిలక్ వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# దాతల కృషితో భూపేష్ గుప్తా నగర్ ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భూపేష్ గుప్తా నగర్ ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ అభ్యర్థన మేరకు మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ (ఎం వి ఎఫ్) వారి ఆధ్వర్యంలో పాఠశాలకు తాగునీరు మరియు ఇతర అవసరాలకు బోర్ వేయించడం జరిగినది .పాఠశాలకు కావలసినటువంటి వాటర్ ట్యాంకులు మరియు పైప్ లైన్ ను వేయించడానికి, క్రీడాస్థలము శుభ్రం చేసి పాఠశాలకు సహకరించిన ఎం వి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపిన హెడ్మాస్టర్ డేవిడ్ , సిఆర్పిఎఫ్ సభ్యులు కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ భూపేష్ గుప్తా నగర్ కాలనీ అధ్యక్షులు నారగోని శ్రీనివాస్ యాదవ్ ,పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి , విజయ్ కుమార్, మాధవి దేవి, వేణుగోపాల్, సంఘమిత్ర, సునీత, రాజ్యలక్ష్మి, లలితలు. కార్యక్రమంలో ఎమ్ వి ఫౌండేషన్ సభ్యులు వెంకటస్వామి, సువర్ణ కాలనీవాసులు నీరుడు ,వెంకటేష్ ముదిరాజ్, జాల శివ కుమార్ యాదవ్, జాల శ్రీనివస్ యాదవ్ కందికంటి భరత్ గౌడ్, కందకట్ల శివకుమార్ రెడ్డి, కొత్తోల రాజు, కట్ట మురళి మరియు యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి నేత మాధవరం కాంతారావు పుట్టిన రోజు వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాధవరం కాంతారావు పుట్టిన రోజు వేడుకలు బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ పరిధిలోని ఖైత్లాపూర్ ప్రభుత్వ పాఠశాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా కాంతారావు అభిమానులు ఆయన్ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఏర్పాటు చేసిన భారీ కేక్ ని మాధవరం కాంతారావు విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో కట్ చేసి విద్యార్థులందరికీ రైటింగ్ ప్యాడ్స్ పెన్నులు, పెన్సిల్లతో కూడిన స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీకర్ రావు, శంకర్ రెడ్డి, రవి, రాము, బబ్లు, ప్రేమ్, సైలేష్, బాలనారాయణ, సుధ, రేవతి, నాగలక్ష్మి, లహరి తదితరులు పాల్గొన్నారు.

# మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్ కు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బాల నారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం డిప్యూటీ కమిషనర్ ను తన కార్యాలయంలో అంబాల నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గౌడ జాతికి చెందిన మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడం తమకు ఆనందదాయకం అన్నారు. చిన్నతనం నుండి స్వయంకృాఎషితో, పట్టుదలతో చదివి ఈ స్థాయికి చేరుకున్నాడని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన తోటి సహద్యోగులకు నాయకత్వం వహించి రాష్ట్ర సాధనలో ముందు వరసలో నిలిచాడని కొనియాడారు. అతని పోరాటాలు, అంకితభావం, ప్రస్తుత తరానికి ఆదర్శప్రాయమనీ పేర్కొన్నారు.

# అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థుల కోసం

## యూనిస్కోలర్స్, యుని క్రెడ్స్ సంయుక్త నిర్వహణలో యు.ఎస్.ఏ నేడు ఎడ్యుకేషన్ ఫెయిర్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఈ నెల 24 వ తేదీ న యూనిస్కోలర్స్ మరియు యుని క్రెడ్స్ సంయుక్త నిర్వహణలో జరగబోయే యుఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్ సంబంధించిన పోస్టర్ లాంచ్ కార్యక్రమ0, సోమాజిగూడ , రాజ్ భావన రోడ్ లో గల వారి బ్రాంచ్ ఆఫీస్ నందు జరిగింది. అనంతరం ఇటువంటి ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించటం ద్వారా అమెరికా లో చదవాలి అనుకునే విద్యార్థులు వారి తల్లితండ్రులు తమకు వున్నా సందేహాలను నేరుగా విదేశీ ఉన్నత విద్యాలయాల ప్రతినిధులను కలిసి తెలుసు కోవచ్చు అని, అలాగే ఇతర సలహాలు , సూచలను అడిగి తెలుసుకునేందుకు వీలుగా ఉంటుంది అని, మరియు దీనివలన విద్యార్థులు మంచి అవగాహనా ఏర్పర్చుకోగలరని , నిర్ణిత ఖర్చు , స్కాలర్ షిప్స్ , విద్య , ఉపాధి అవకాశాలు, విద్య విధానంలో వస్తున్న నేటి మార్పులు ముందుగా తెలుసుకోవటం ద్వారా, నేటి పోటీ ప్రపంచంలో తాము ఏ దిశగా అడుగులు వేయాలో కూడా నిర్ణయించుకోగలరు అని తెలిపారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఉదయం10గంటల నుంచి సాయంత్రం 5 గంట వరకు నిర్వహిస్తారు. విద్యార్థులతో మాట్లాడేందుకు అమెరికాలోని దాదావు 15 యూనివర్సిటీలు, కాలేజీల ప్రతినిధులు అక్కడికి చేరుకుంటారు. అలాగే ఉన్నత చదువులకు అవసరమైన విద్య రుణాలు, అర్హతలు , అవకాశాలు గురించి కూడా అదే రోజు వారి కార్యాలయంలో నిర్వహించే యూనిక్రెడ్స్ ద్వారా తెలుసుకోవచ్చి అని, విద్యార్థులు వారికి విదేశీ ఉన్నత విద్యకు కావలసిన అన్ని ముఖ్య విషయాలు వారికి ఒకే చోటా లభ్యమౌతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో , యునిస్కోలర్స్ ప్రతినిధి, బిజినెస్ హెడ్ రాజ్ నున్న, రీజినల్ మేనేజర్ రాజేష్ వెలమర్తి , గురుప్రీత్ , సత్యజిత్, మరియు తేజస్విని అలాగే యు ని క్రెడ్స్ సంస్థ రీజినల్ మేనేజర్ భవ్య బండ, శీఫలి పాల్గొన్నారు

# కొలువుదీరిన సమ్మక్క- సారలమ్మలు





మేజర్ న్యూస్, నంగునూర్ :- నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో సమ్మక్క - సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున వైభవోపేతంగా సమ్మక్క గద్దెకు చేరుకుంది. సమ్మక్క - సారలమ్మ గద్దెల సమీపంలో గల పిలి గుండ్ల నుంచి సమ్మక్క తల్లిని శివసత్తుల పూనకాల నడుమ, దప్పు చప్పుళ్లతో అంగరంగ వైభవంగా గద్దెల వద్దకు తరలించారు. ఈ సందర్భంగా జరిగిన అపూర్వ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు పిలి గుండ్ల నుంచి గద్దెల వరకు కిక్కిరిసి పోయారు. బుధవారం సారలమ్మ గద్దెకు రాగా, గురువారం సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకోవడంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు మండల నలుమూలల నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకునే అవకాశం ఉన్నందున ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా శనివారం సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేయనున్నారు.

# తూప్రాన్‌లో వరుస దొంగతనాలు

- ఒకరోజు రెండు ఏటీఎంలలో చోరికి యత్నం, 6 ఇండ్లల్లో చోరీలు, నగలు,నగదు అపహరణ, తాళం వేసిన ఇండ్లే టార్గెట్ గా దోపిడీలు
- తూప్రాన్ లో ప్రజల భయాందోళనలు -
- నిజాలు రాసే పత్రికా
- విలేకరులపైన ఎస్ ఐ శివానందం కక్ష సాధింపు చర్యలు

తూప్రాన్ :మేజర్ న్యూస్ తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్న దొంగతనాలు సంఘటనలపై కేసులు నమోదవుతున్నాయి తప్ప పోలీసులు దొంగలను పట్టుకోని ఒక్క కేసులో నైనా రికవరీ చేసిన దాఖలు లేకపోవడంతో తరచూ తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ గా చేసుకుని జరుగుతున్న దొంగతనాల పై ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తాజాగా బుధవారం రాత్రి పోతరాజు పల్లి వద్ద ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియా ఏ టీ ఏం కేంద్రాలలో దుండగులు చోరికి విఫల యత్నం చేశారు. రెండు కేంద్రాలలోనూ ఉన్న సీ సీ కెమెరాల వైర్లను,విద్యుత్ వైర్లను, ఏటీఎం అలారం వైర్లను పీకేశారు. ఏటీఎం మిషన్లను ధ్వంసం చేసి చోరికి యత్నించారు. పెట్రోలింగ్ పోలీసుల అలికిడి విని పారిపోయారు. అలాగే తూప్రాన్ లోని ఒకటో వార్డులో వరుసగా ఐదు ఇండ్లల్లో దుండగులు తాళాలను పగులగొట్టి లోపలకు చొరబడ్డారు.పోలీసు క్వార్టర్స్ దగ్గర సంజనా సుల్తానా ఇంట్లో చొరబడి బీరువాను పగులగొట్టి అందులో నుంచి తులం బంగారు నగలను ఎత్తుకెళ్లారు.జక్కపురం నాగరాజు ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు వారు ఉంటున్న గదికి బయటనుంచి గొల్లెం పెట్టి మరో గదిని దోచారు.అక్కడ ఏమి దొరకలేదు.పక్కనున్న జక్కపురం సత్తయ్య ఇంట్లో చొరబడి చోరికి యత్నించారు.పుష్పమ్మ ఇంట్లో చొరబడి బట్టలు,వస్తువులను దోచుకెళ్లారు. గురువారం ఉదయం పూట ప్రైవేటు స్కూలు లో టీచరుగా పనిచేస్తున్న కాటం ఉమారాణి ఇంటి తాళం పగులగొట్టి లోపలకు దూరి బీరువాలో ఉన్న సుమారు 12 తులాల బంగారు ఆభరణాలను,పదివేల నగదును దోచుకెళ్లారు. చోరీలు జరిగిన 2 ఏటీ ఏంలను, ఇండ్లను తూప్రాన్ సీ ఐ కృష్ణ పరిశీలించారు. క్లూస్ టీమ్ కూడా వచ్చి దొంగల ఆధారాలను సేకరించారు. బాధిత కుటుంబాల వారు దొంగతనాలపై పోలీసులకు ఫిర్యాదులు చేశారు. తూప్రాన్ లో తరచూ జరుగుతున్న చోరీలు ప్రజలను కునుకు లేకుండా చేస్తున్నాయి. దొంగలు ఇండ్లనే కాకుండా మెయిన్ రోడ్డు పై ఉన్న దుకాణాలను కూడా వదలడం లేదు. తాళం వేసి ఉన్న ఇండ్లు, దుకాణాలు, షాపుల్లో కాళీగా కనిపించే కౌంటర్లను చూసి దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. గ్రామాల్లో కూడా దొంగలు రెచ్చిపోతున్నారు. పది రోజుల క్రితం వెంకటాయపల్లి గ్రామంలో మూడు ఇండ్లల్లో దొంగతనాలు జరగడం, ఇరవై రోజుల క్రితం నాలుగు ఎరువులు,సిమెంటు దుకాణాల్లో నగదు దోపిడి జరగ్గడం , మూడు రోజుల క్రితం నర్సాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ధ్ డ్రిప్ పైపుల షాపులో పట్టపగలే దుండగులు ప్రవేశించి డ్రాలో నుంచి లక్షకు పైగా నగదును ఎత్తుకెళ్లిన సంఘటన గురించి తెలిసిందే.అయితే ఇక్కడి పోలీసులు దొంగలను పట్టుకొని దొంగతనాలను అరికట్టే చర్యలు తీసుకోవాల్సింది పోయి జరుగుతున్న దొంగతనాల గురించి వార్తలు రాస్తున్న విలేకరులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇందు కోసం కొందరు విలేకరులతో,బయటి వ్యక్తులతో టీం ఏర్పాటుచేసుకుని మిగతా మీడియాపై సాధింపు వైఖరిని పాటిస్తున్నారు. తాజాగా తూప్రాన్ ఎస్. ఐ గారు జరిగిన సంఘటనపై ఉన్నది ఉన్నట్లు వార్త కథనాలు రాసిన ఇద్దరు విలేకరులను ఆయన క్రియేట్ చేసిన పోలీసు ప్రెస్ గ్రూపు లో నుంచి రిమూవ్ చేసిన విషయం స్థానికంగా చర్చనీయాంశం అయింది. ఈ కక్ష సాధింపు వ్యవహారంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు వెళ్లాయి.

# ప్రజా ప్రభుత్వంలో అందరికి సమన్యాయం జరుగుతుంది

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:ప్రజా ప్రభుత్వంలో అందరికి సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్ అన్నారు. గురువారం నారాయణరావుపేట మండలంలోని జక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ముఖ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తలకు, నాయకుని ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు. జక్కాపూర్ గ్రామంలో ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ బలంగా, ఐక్యమత్యంగా ఉందని, అదే ఐక్యమత్యంతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి, అందరికి అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రాజేశం గౌడ్, సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్, చిన్నకోడూర్ సీనియర్ నాయకులు కనకయ్య, తీగల భాస్కర్, పల్లె పర్శరాములు, నిరుగొండ దేవయ్య, కయ్యాల అంజయ్య, గుండెల్లి వేణు, పల్లె ప్రశాంత్, జక్కుల కనకయ్య, ఎండి షాదుల్, రఫి, పనుగట్ల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# బోగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం చైర్మన్‌గా ఎండి యాదుల్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు మరియు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మాజీ జెడ్పిటిసి జి అంజయ్య రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఏ ప్రభాకర్ మాజీ సర్పంచ్ కర్చల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బొగులంపల్లి ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతుల సమావేశం గురువారం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. చైర్మెన్ గా ఎండి యాదుల్ రాయి పల్లి గ్రామం, వైస్ చైర్మన్ గా పి శ్రీనివాస్ రెడ్డి నాగన్ పల్లి గ్రామం, కార్యదర్శిగా ఎస్ తిరుపతి ఇందూర్ , కన్వీనర్ గా ఏ కృష్ణ కర్చల్ , కోశాధికారిగా ఎం విటల్ నాగన్ పల్లి,మరియు బగిలి వీరప్ప, డి నర్సారెడ్డి ,ఏ బాబయ్య ,మిన్పూర్ అశోక్, కాశీ మానెప్ప, జి నారాయణ, సిరూర్ సుభాష్ ,సిహెచ్ అంజయ్య ,బి లక్ష్మయ్య డైరెక్టర్లుగా నియమించడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో ఆయకట్టు గ్రామాల రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

# గంగా మాత మైసమ్మను తల్లి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని హస్నాబాద్ గ్రామ శివారులోని గంగమాత మైసమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ఆదిలక్ష్మి ఆశ్రయ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ మండల ప్రజలను ఆ గంగా మాత చల్లగా చూడాలని ఆ గంగాదేవిని వేడుకొనడం జరిగింది .ఇందులో ఈయొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు బస్వరాజు పటేల్,ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్,మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్ , మాజీ సర్పంచ్ హన్మంతు,మారుతి మారుతీ రావు పటేల్.అశోక్.సంగమేష్. ముదిరాజ్.మరియు బి ఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.